డీజీపీగా బాధ్యతలు చేపట్టిన జితేందర్‌ను శుక్రవారం జీహెచ్‌ఎంసీ ఈవీడీఎం కమిషనర్ రంగనాథ్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. - సిటీబ్యూరో, జూలై 12 (నమస్తే తెలంగాణ)

గంటలోనే ఆచూకీ కనుగొన్నారు

చార్మినార్, జూలై 12 : ఇంటి నుంచి తప్పిపోయిన ఓ చిన్నారిని గంటలోనే పోలీసులు గుర్తించి, క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బాలస్వామి కథనం ప్రకారం.. భవానీనగర్ పరిధిలోని డాజి లింగ్ పాఠశాల సమీపంలో నివసించే ఫౌజియా ఫాతిమా కుమార్తె ఎనిమిదేండ్ల ఇమాన్ ఫాతిమా గతకొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. శుక్రవారం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లాల్సి ఉండగా.. ఇమాన్ ఫాతిమాను పాఠశాలకు పంపలేదు. ఉదయం 9 గంటల సమయంలో ఫౌజియా ఫాతిమా ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా.. ఇమాన్ ఫాతిమా ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. తల్లి ఇంట్లో పనులు ముగించుకొని చూడగా కూతురు కనిపించలేదు. పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. ఆందోళన చెందిన ఫాతిమా భవానీనగర్ పోలీసులను ఆశ్రయించింది. దర్యాప్తులో భాగంగా ఇన్‌స్పెక్టర్ బాలస్వామి మూడు ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసు బృందాలు ఇమాన్ ఫాతిమా మొఘల్‌పుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని హరిబౌలి ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఇమాన్ ఫాతిమా ఉన్న ప్రాంతానికి చేరుకున్న పోలీసులు.. క్షేమంగా ఆమెను స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఫౌజియా ఫాతిమాకు చిన్నారిని అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, పోలీసు అధికారులు, సిబ్బందికి బాలిక కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక మార్షల్స్

సిటీబ్యూరో, జూలై 12(నమస్తే తెలంగాణ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్యను సమర్థవంతంగా నియంత్రించే క్రమంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ మార్షల్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎస్‌సీఎస్‌సీ సహకారంతో మొదటి దఫాగా 83 మందికి సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రత్యేక డ్రెస్ కోడ్ కలిగిన ట్రాఫిక్ మార్షల్స్ ఐటీ కారిడార్‌లోని బాటిల్‌నెక్, అత్యంత రద్దీగా ఉండే జంక్షన్ల వద్ద విధులు నిర్వర్తిస్తారు. ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు వీరు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పని చేయనున్నారు. ట్రాఫిక్ మార్షల్స్ సహకారంతో రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ నియంత్రణ మరింత సులభతరం కానుండటంతోపాటు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘనులపై, ఇతర అంశాలపై దృష్టి పెట్టే అవకాశముంటుందని అధికారులు చెబుతున్నారు. కాగా, ట్రాఫిక్ నియంత్రణకు రూపొందించిన మార్షల్స్ విధానాన్ని శుక్రవారం కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌తో కలిసి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మహంతి మాట్లాడుతూ.. సైబరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు కారిడార్‌లోని అన్ని కంపెనీలు పోలీసులకు సహకరించాలన్నారు. ఇప్పటికే సొసైటీ ఆఫ్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సీఎస్‌సీ) పలు విధాలుగా, అందులోని సభ్యత్వం ఉన్న కంపెనీలను అభినందించారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ట్రాఫిక్ మార్షల్స్ బాధ్యతాయుతంగా పనిచేసి, పోలీసు శాఖకు వన్నెతెచ్చే విధంగా విధులు నిర్వర్తించాలని సీపీ మార్షల్స్‌కు సూచించారు. జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ మార్షల్స్‌కు ఆయా కంపెనీల సహకారంతో తగిన గౌరవ వేతనం చెల్లిస్తామన్నారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ మార్షల్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రహేజా మైండ్ స్పేస్ డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, ట్రాఫిక్ అదనపు డీసీపీలు శివకుమార్ వీరన్న, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ పి.నాగభూషణం, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ మార్షల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ల సర్వేతో నిరంతర విద్యుత్

సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

సిటీబ్యూరో, జూలై 12(నమస్తే తెలంగాణ): క్షేత్ర స్థాయిలో చేపట్టిన 11కేవీ ఫీడర్ల సమగ్ర సర్వేతో నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సౌత్ సర్కిల్‌లోని చార్మినార్, గుల్జార్‌హౌజ్, పత్తర్‌గట్టి, సైబర్ సిటీ సర్కిల్‌లోని కేబుల్ బ్రిడ్జి, అంబేద్కర్ యూనివర్సిటీ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సమగ్ర సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో చేపట్టే సమగ్ర సర్వేతో యావత్ మౌలిక వసతుల సమాచారం ఒక యాప్‌లో ఉంటుందన్నారు. ఇందుకోసం కొత్తగా టీజీ ఎస్‌పీడీసీఎల్ జీఐఎస్ అస్సెట్ ఇన్‌స్పెక్షన్ మెయింటెనెన్స్ సిస్టం(టీజీఐఐఎంఎస్) పేరుతో యాప్‌ను రూపొందించామన్నారు. ఇందులో సబ్‌స్టేషన్స్, పోల్ లొకేషన్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ స్ట్రక్చర్, రింగ్ మెయిన్ యూనిట్, ఆటో రిక్లోజర్, లైన్ ఏబీ స్విచ్‌లను జీఐఎస్ మ్యాపింగ్ చేయడంతో పాటు విద్యుత్ స్తంభం పరిస్థితి, ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగల పరిస్థితి వంటి విషయాలను, రేఖాంశాలతో యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో 90 శాతం సర్వే పూర్తయిందని, ఈ సమాచారం ఆధారంగా సెక్షన్ల వారీగా చేయాల్సిన అభివృద్ధి పనులపై ఖచ్చితమైన అంచనాలు నమోదవుతాయని సీఎండీ తెలిపారు. సర్వేలో టీజీ ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ డా.ఎన్.నర్సింహులు, చీఫ్ ఇంజినీర్లు పి.ఆనంద్, కె.నరసింహ, ఎస్‌ఈలు పి.వెంకన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ దారుణ హత్య

అమీర్‌పేట్, జూలై 12: నిర్మానుష్య ప్రదేశంలో ట్రాన్స్‌జెండర్ హత్యకు గురైంది. ఈ ఘటన శుక్రవారం సనత్‌నగర్ పీఎస్ పరిధి ఫతేనగర్ వాల్మీకీనగర్ సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు హత్యకు గల కారణాలను తెలుసుకుంటున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన షీలా అలియాస్ షేక్ సాజిద్ అహ్మద్ అబ్బాస్(30) బాలానగర్ హెచ్‌ఎంటీ సొసైటీలో ఉంటూ.. చుట్టుపక్కల ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్నది. గుర్తు తెలియని వ్యక్తులు డబ్బుల కోసం షీలాను నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసి హత్య చేసి ఉంటారని బాలానగర్ ఏసీపీ జి.హనుమంతరావు తెలిపారు. ఘటనా స్థలం నుంచి పొడవైన కర్రతో పాటు కొన్ని అనుమానాస్పద వస్తువులను క్లూస్ టీమ్ సిబ్బంది సేకరించారు. సీసీ టీవీ పుటేజీ ఆధారంగా సనత్‌నగర్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మరోవైపు బాలానగర్ పీఎస్ పరిధిలోని ఓ రౌడీషీటర్ సహా, నలుగురిని అదుపులోకి ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది.

ట్రాన్స్‌జెండర్ల నిరసన..

డబ్బుల కోసమే కొందరు తమను వేధిస్తున్నారంటూ శుక్రవారం మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు సనత్‌నగర్ పీఎస్ ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. వీరి ఆందోళనకు పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు సంధ్య మద్దతు పలికారు. వెంటనే నిందితులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని బాలానగర్ ఏసీపీ, సనత్‌నగర్ పోలీసులను కోరారు.

హత్యలు, హత్యాయత్నాలు తగ్గాయట!

సిటీబ్యూరో, జూలై 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు మెరుగయ్యాయని నగర పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు. 2023 జనవరి నుంచి జూన్ 30 వరకు, ఈ ఏడాది ఆరు నెలలతో పోలిస్తే హత్యలు, హత్యాయత్నాలు, రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెల్లడించారు. అయితే, దొంగతనాలు, దోపిడీలకు సంబంధించిన అంశాలను ఈ ప్రకటనలో ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. కాగా, డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని, గతేడాది తొలి ఆరు నెలల్లో 103 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 151 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.

నేరం	2023 (జనవరి -జూన్)	2024 (జనవరి -జూన్)	తగ్గుదల శాతం
హత్యలు	47	45	5
హత్యాయత్నాలు	155	145	8
తీవ్రమైన దాడులు	151	103	17
రోడ్డు ప్రమాదాలు	209	160	24

అత్తాపూర్‌లో బాంబు కలకలం

బండ్లగూడ, జూలై 12: అత్తాపూర్ శ్రీచైతన్య పాఠశాలలో బాంబు కలకలం రేపింది. దీంతో భయాందోళనకు గురైన పాఠశాల కరస్పాండెంట్ పుష్ప పోలీసులకు సమాచారమిచ్చారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో బాంబు పెట్టామని నాచారం శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్‌కు ఈ-మెయిల్ వచ్చింది. అక్కడి కరస్పాండెంట్ అత్తాపూర్ పాఠశాల కరస్పాండెంట్ పుష్పకు సమాచారమిచ్చారు. దీంతో ఆమె భయాందోళనకు గురై రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే విద్యార్థులను అక్కడి నుంచి బయటకు తీసుకువచ్చి.. వారి తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. పాఠశాలకు చేరుకున్న పోలీసులు 3 గంటల పాటు తనిఖీ చేసి, బాంబు లేదని తేల్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

వర్క్‌ఫ్రమ్ హోం పేరుతో మోసం

రూ.5.72 లక్షలు పోగొట్టుకున్న మహిళ

కీసర, జూలై 12: సైబర్ నేరగాళ్లు వర్క్ ఫ్రమ్ హోం పేరుతో ఓ మహిళను మోసం చేశారు. ఈ ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర మండల కేంద్రంలోని రాక్ ఫ్రంట్ కాలనీలో ఉంటున్న ఓ మహిళకు ఈ నెల 4వ తేదీన వాట్సాప్ నంబర్‌కు ఓ లింక్ వచ్చింది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి చూడగా.. వర్క్‌ఫ్రమ్ హోం ద్వారా ఇంటి వద్దనే ఉంటూ డబ్బు సంపాదించవచ్చని సైబర్ నేరగాళ్లు సూచించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు తన అకౌంట్ వివరాలను టెలీగ్రామ్ ద్వారా వారికి అందించింది. వారు వెంటనే యూజర్ ఐడీ పాస్‌వార్డ్‌తో ఒక ఐడీని క్రియేట్ చేసి వాట్సాప్ నంబర్‌కు పంపించారు. నేరగాళ్ల మాటలు నమ్మిన ఆమె వారు సూచించిన టెలీగ్రామ్ గ్రూప్‌లో లాగిన్ అయ్యింది. రూ.5,000 పెట్టుబడి పెడితే.. రూ.800 బోనస్ కలిపి ఇస్తామని నేరగాళ్లు చెప్పడంతో బాధితురాలు వారికి నగదు బదిలీ చేసింది. మొదటి రోజు ఆమె ఖాతాలోకి డబ్బులొచ్చాయి. ఒక మంచి ఆఫర్ ఉన్నదని చెప్పిన నేరగాళ్లు.. రూ.1,46,000 డిపాజిట్ చేస్తే జీఎస్‌టీ కట్ చేసుకొని.. రూ.3 లక్షలు వస్తాయన్నారు. బాధితురాలు భర్త సహకారంతో అప్పు చేసి.. సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాకు నగదు బదిలీ చేసింది. సోమవారం మరోసారి రూ.3,26,000 డిపాజిట్ చేస్తే రూ.21 లక్షలు వస్తాయంటూ నేరగాళ్లు సూచించగా.. బాధితురాలు బదిలీ చేసింది. సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మిన బాధితురాలు 7 రోజుల్లోనే రూ. 5,72,000 పోగొట్టుకొని, కీసర పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో స్నేహితుడిపై దాడి

చికిత్స పొందుతూ మృతి

మాదాపూర్, జూలై 12: మద్యం మత్తులో ఇద్దరు స్నేహితుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో ఒకరు మరణించారు. ఈ ఘటన శుక్రవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అరవింద్ సింగ్ (21), మన్‌సింగ్ స్నేహితులు. వీరిద్దరూ కలిసి మియాపూర్‌లోని కల్వరీ టెంపుల్ రోడ్డులో ఉంటూ.. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇరువురు తరచూ గొడవ పడుతుంటారు. ఈనెల 8వ తేదీన కల్వరీ టెంపుల్ రోడ్డులో ఇద్దరు మద్యం సేవించి గొడవపడ్డారు. అరవింద్‌సింగ్ తన చేతి కడియంతో మాన్‌సింగ్ ముక్కు, తలపై బలంగా కొట్టాడు. దీంతో మాన్ సింగ్ స్పృహతప్పి పడిపోయాడు. చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించగా.. మాన్ సింగ్ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి మేనమామ మిథున్ సింగ్ మియాపూర్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్లాక్ ఫిలిం ఉంటే కేసు

నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్

సిటీబ్యూరో, జూలై 12(నమస్తే తెలంగాణ): బ్లాక్ ఫిలిం అద్దాలతో తిరిగే వాహనాలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల వ్యవధిలో 1007 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ వెల్లడించారు. వాహనాలకు బ్లాక్ ఫిలిం వేసుకొని తిరగడంపై నిషేధం ఉన్నదని, ఆ నిబంధనల మేరకు 70 శాతం ముందు విండోకు వెలుగు వచ్చే విధంగా, వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుగు వచ్చే విధంగా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బ్లాక్ ఫిలిమ్‌ను తొలగించడంతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★పీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆహార మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

HOME TUITIONS

★Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578. NT-339536-All

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

PLOT FOR SALE

★విహారి న్యూ City శ్రీశైలం హైవే, కడ్తాల్ దగ్గర, DTCP RERA Apprd. ప్లాట్లు, ఫార్మా విలేజ్ మెగా టౌన్‌షిప్, RRRకి దగ్గరలో గ॥ 8,459/- & EMI సౌ॥, CC రోడ్లు మొ॥ అన్ని Devps.తో. Ph: 9985469896. NT-325871

PLOT FOR SALE

★బిగ్ వెంచర్ 75 ఎకరా గేటెడ్ కమ్యూనిటీ రిసార్ట్ ఫామ్ ప్లాట్స్, నియర్ యాదాద్రి ఆలేర్ ఓన్లీ 6 లాక్స్ ఫామ్‌ప్లాట్స్ రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి అనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★కల్వకుర్తి మున్సిపాలిటీ లిమిట్స్‌లో INDP ఓపెన్ ప్లాట్స్, తిరుపతి బైపాస్ రోడ్‌కు దగ్గరలో, 40' రోడ్స్ All Devps.తో, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. గజం: రూ. 15-25 వేలు. Ph: 8639201611, 9849370812. NT-334247

★Gated Community, RERA Approved Villa Plots for Sale with Bank Loans on Bombay Highway, Near Sangareddy. Contact: 9154367697. NT-328289

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ ప్లాట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ అనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

FLAT FOR SALE

★39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

★Flat No. 502, 2BHK, 1219 Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101. NT-333659

HOUSE FOR SALE

★Alwal Prop New INDP 2BHK House in 244/Sq.yds., E/F, 1250/Sft. @ 1.3 Cr. & G+1/Duplex 2500/Sft. @ 1.53 Cr. only with Lift provision. Ph: 7331183679 / 7893597609. NT-97902

WANTED

jobs Apply Now!

★Male Wardens for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Salary with Accommodation. Qlfy: Graduation, Age: 35 to 45 yrs. 8106841115, 9000111148. NT-97898

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

TO-LET

★3 Shutters for Rent: Real Estate Offices & Other Offices, Shops etc., Mahalaxmi Venchar, Opp. Babil College, Dabilpoor Road, Medchal. Ph: 9949059324. NT-325877

TO-LET COMMERCIAL

★Commercial 2000 Sft., Fully Furnished Plug & Play, New, 30 Seater Office, Pragathi Plaza, 1st Floor, Ayyappa Society, Madhapur. 9063284312. NT-333831

LEASE

★East Facing 2 Side Road G+1 Property for Commercial Lease for 5 yrs. at Swaraj Nagar, Borabanda, Suitable for Hotel, Hostels or any Office purpose. 9247941767. NT-326115

CHANGE OF NAME

★I, QUMAR ARA, W/o. Mohammed Waheed Pasha, R/o. H.No. 11-4-423/A, Red Hills, Hyd., Passport bearing No. N651638 hereby Change My Name QAMAR ARA to QUMAR ARA for all future purposes. NT-327696

★I, G SHILPA, W/o. G Neeraj Kumar, Aged about 42 years, R/o. H.No. 720, Sadar Bazar, Bolarum, Secunderabad-500 010, Telangana. I Changed My name from SHILPA NEERAJKUMAR GINKUT to G SHILPA for all purpose. NT-97906

★I, EERI USHARANI, D/o. Eeri Guruvaiah, R/o. H.No. 9-51, Shanthi Nagar, Pedda Amberpet Village, Adbullapurmet (M), RR Dist., TS-501 505, hereby inform that My Original Name "EERI USHARANI". But, as per Aadhar My Name is "USHA" is wrong Name My Original Name as per Marksheet of Memo (SSC) is EERI USHARANI. NT-326031

SMART HOUSES FOR SALE

Independent & Duplex
Near Kushaiguda, Hyd.
PROPERTY FEATURES
Bed Rooms
Bath Rooms
Balcony's
Living Rooms
Modern Kitchen
Lift Facilities

Get in Touch
DONIPARTHI PROJECTS
(OPC) PRIVATE LIMITED
@Kushaiguda, Hyderabad.
Ph: 94403 88464
94946 72038

CHANGE OF NAME

★I, SAINATH KRISHNA MURTHY, S/o. SK Murthy, R/o. H.No. 1-5-1055/63, Flat No. 302, Sree Siddhi Castle, Road No. 4, Sai Baba Nagar Colony, Old Alwal, Secunderabad, Telangana-500 010. Changed My Name as SAINATH K IYER. NT-325759

★I, AJAY KUMAR HINDUJA, S/o. Late Biharilal Hinduja, R/o. H.No. 1-4-470/201, Sri Sai Nilayam, Bhagwati Enclave, Satyanagar, Kothapet, Saroornagar (M), RR Dist-35, TS, hereby inform that My actual Name is AJAY KUMAR HINDUJA and the same is in My Educational Certificates. So, I Changed My Name to ROHAN HINDUJA. NT-326130

LOST

★I, GARIKIMUKKU BEULAH VIJAYA, W/o. Purushotham Perumalla, R/o. H.No. 2-132, Shiva Ganga Colony, Road-4, Munaganoor Road, Peddamberpet, Hayathnagar, Hyd., have Lost My below Original Documents at Peddamberpet, Hayathnagar: 1) Release Deed Doct.No: 8052/2018, Dt: 04-08-2018, 2) Sale Deed Doct.No: 3967/1999, Dt: 13-07-1999, SRO-Peddamberpet, RR Dist. and 3) Title Deed Doct.No: 42796 issued by MRO-Hayathnagar. If found, Call: 7680948337. NT-326030

★I, SARASWATHI BATHULA, D/o. V.V. Narayana Reddy, R/o. Villa No. 33, Vasantha City, Bhikshapathi Nagar, Hafeezpet, Hyderabad. I have Lost My Original Document No. 686/1999, while travelling in City Bus from Hafeezpet to Miyapur. If anyone found, pls. Call: 9908953003. NT-326130

★I, GEENI ANJALI PRIYA, Aged 27 Yrs., Occ: Private Employee, R/o. House No. 17-22/3, Road No. 21, Vishnupri Colony, Peerzadiguda, Hyderabad, Uppal, Pin code-500 098, has Lost Original Passport No. B7706138, while travelling from Uppal to Peerzadiguda. If found, pls. Contact: 8074974883. NT-325880

★I, PENTAIAH PASHAM, S/o. Pasham Veraiah, 34-Puppalguda, Rajendra Nagar, Ranga Reddy-500 075, while I was travelling Puppalaguda Village Bus Stop to Narsing, I Lost My Passport No. B9577637, Dated 28/06/2024. If found, Call: 9346810511. NT-PB

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనల